PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక 225 | పేజీలు : 8 | వెల రూ.5 | మంగళవారం 08.09.2026
ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated to All Districts of Telangana and Andhra Pradesh

WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
94940 54338
WANTED REPORTERS



# ఇందిరమ్మ రాజ్యం అంటే మహిళలను అవమానించడమేనా ?

## అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ బ్లాక్ డే



### నల్ల దుస్తులతో నిరసన.. పోలీసులతో తోపులాట.. హరీశ్‌రావు టీషర్ట్ విప్పి ఆందోళన

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు:
తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజే బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు, నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద అడ్డుకున్నారు. నల్ల టీషర్టులపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావించే నినాదాలు ఉండటంతో వాటిని ధరించి అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించలేమని పోలీసులు స్పష్టం చేశారు. దీంతో బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. అసెంబ్లీలోకి వెళ్లేందుకు అనుమతించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. నల్ల టీషర్టులు ధరించడం ప్రజాస్వామ్య నిరసనలో భాగమని, తమను అడ్డుకోవడం సరికాదని వారు ప్రశ్నించారు. పోలీసులు అనుమతించకపోవడంతో హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు టీషర్టులు విప్పి బనియన్లతో నిరసన తెలిపారు. అనంతరం కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని తెలంగాణ భవన్‌కు తరలించారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో కొందరు బీఆర్ఎస్ నేతలకు గాయాలైనట్లు ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కిందపడటంతో గాయమైందని, హరీశ్‌రావు కూడా తోపులాటలో కిందపడినట్లు బీఆర్ఎస్ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు పోలీసులు మాత్రం నల్ల టీషర్టులపై ఉన్న అభ్యంతరకరమైన నినాదాల కారణంగానే ప్రవేశాన్ని నిరాకరించామని, అసెంబ్లీ భద్రతా నిబంధనల ప్రకారమే వ్యవహరించామని తెలిపారు. అసెంబ్లీ గేటు వద్ద మహిళా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విషయంలోనూ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు జుట్టు పట్టుకుని లాగారని బీఆర్ఎస్ ఆరోపించింది. సునీతా లక్ష్మారెడ్డి తనను పోలీసులు చేతులు పట్టుకుని లాగడంతో కిందపడిపోయానని, అవమానకరంగా వ్యవహరించారని ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా స్పందిస్తూ మహిళా ప్రజాప్రతినిధుల పట్ల ఇలాంటి వ్యవహారం సరికాదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సునీతా లక్ష్మారెడ్డి ఈ ఘటనను అసెంబ్లీ చరిత్రలో 'బ్లాక్ డే'గా అభివర్ణించారు. మహిళా సభ్యులను గొంతు పట్టడం, జుట్టు లాగడం, లాగి పడేయడం వంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి అవమానమని ఆమె మండిపడ్డారు. 'ఇందిరమ్మ రాజ్యం అంటే మహిళలను అవమానించడమేనా?' అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా, అసెంబ్లీ లోపల కూడా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. స్పీకర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై తాతా మధు మాత్రం తాను స్పీకర్‌ను కించపరిచే ఉద్దేశంతో మాట్లాడలేదని, తన వ్యాఖ్యలను వక్రీకరించారని స్పష్టం చేశారు. ఈ వివాదంపై కాంగ్రెస్ తరఫున చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. అసెంబ్లీ బయట చోటుచేసుకున్న పరిణామాలపై తెలంగాణ హైకోర్టు కూడా తీవ్రంగా స్పందించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. ప్రజాప్రతినిధులు తమ రాజ్యాంగబద్ధ బాధ్యతలను నిర్వర్తించేందుకు అసెంబ్లీలోకి ప్రవేశించే విషయంలో ఆటంకాలు కల్పించరాదని స్పష్టం చేస్తూ, పోలీసుల వ్యవహారశైలిపై తీవ్రంగా ప్రశ్నించింది. మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగినట్లు బీఆర్ఎస్ ఆరోపిస్తున్న ఘటనలపై కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వెలువడ్డాయి. మొత్తంగా అసెంబ్లీ సమావేశాల తొలిరోజు బీఆర్ఎస్ నల్ల దుస్తుల నిరసనతో ప్రారంభమై, పోలీసులతో ఘర్షణ, నేతల అదుపులోకి తీసుకోవడం, మహిళా ఎమ్మెల్యేలపై ఆరోపణలు, హరీశ్‌రావు టీషర్ట్ విప్పి నిరసన, సభలో తాతా మధు వ్యాఖ్యల వివాదం, స్పీకర్ భావోద్వేగానికి గురికావడం వరకు పరిణామాలు తీవ్ర రాజకీయ దుమారం రేపాయి. ఈ ఘటనలపై బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునివ్వగా, అసెంబ్లీ సమావేశాలు రాబోయే రోజుల్లో మరింత వాడివేడిగా సాగే పరిస్థితి కనిపిస్తోంది.

## కాసిపేట బొగ్గు గనిలో ప్రమాదం

### బ్లాస్టింగ్ సమయంలో నలుగురికి తీవ్ర గాయాలు



మంచిర్యాల – ప్రభాత సూర్యుడు
జిల్లాలోని కాసిపేట బొగ్గు గనిలో ప్రమాదం చోటుచేసుకుంది. గని లోపల 18 డిస్ట్రిక్ట్‌లో బ్లాస్టింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే గని సిబ్బంది స్పందించి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, గాయపడిన వారి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

## గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఉషారాణి




హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు
సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ టి. ఉషారాణి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు నాగర్‌కర్నూల్‌లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ టి. ఉషారాణిని గాంధీ ఆసుపత్రికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఆవె త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు త్రీలైన్ విప్

### రేపటి సమావేశాలకు తప్పనిసరిగా హాజరు.. పార్టీ నిర్ణయానికి అనుగుణంగా ఓటింగ్






హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు:
తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ తన ఎమ్మెల్సీలకు త్రీలైన్ విప్ జారీ చేసింది. రేపటి శాసనసభ, శాసనమండలి సమావేశాలకు సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ స్పష్టం చేసింది. సభలో ప్రవేశపెట్టే బిల్లులు, తీర్మానాలు, ఓటింగ్ ప్రక్రియలో పార్టీ నిర్ణయానికి అనుగుణంగానే వ్యవహరించాలని ఆదేశించింది. విప్‌ను ధిక్కరిస్తే పార్టీ పరంగా చర్యలతో పాటు అనర్హత వేటుకు దారితీసే అవకాశం ఉంటుందని సభ్యులను హెచ్చరించింది. ఇదిలా ఉండగా అసెంబ్లీ సమావేశాల తొలిరోజు బీఆర్ఎస్ చేపట్టిన నల్లచొక్కాల నిరసన ఉద్రిక్తతకు దారితీసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ నల్ల టీషర్టులు ధరించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీ గేటు వద్ద పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని తెలంగాణ భవన్‌కు తరలించారు. నల్ల టీషర్టులతో సభలోకి వెళ్లేందుకు అనుమతించకపోవడంతో మాజీ మంత్రి హరీశ్‌రావు తన టీషర్ట్‌ను విప్పి బనియన్‌తోనే నిరసన తెలిపారు. బీఆర్ఎస్ నేతలు పోలీసుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. మరోవైపు నల్ల టీషర్టులు ధరించడం సమస్య కాదని, వాటిపై ప్రభుత్వాన్ని ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు ఉండటమే ప్రవేశాన్ని నిరాకరించడానికి కారణమని పోలీసులు వెల్లడించారు. మహిళా ఎమ్మెల్యేల విషయంలోనూ ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు జుట్టు పట్టుకుని లాగారని, సునీతా లక్ష్మారెడ్డిని కూడా పోలీసులు దురుసుగా వ్యవహరించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ ఘటనలపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసుల చర్యలకు సంబంధించిన వీడియోలు కూడా రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, సుధీర్‌రెడ్డి తదితరులపై పోలీసులు కేసులు నమోదు చేసినట్లు సమాచారం. పోలీసులపై దాడి, అనుచితంగా ప్రవర్తించడం, విధులకు ఆటంకం కలిగించడం వంటి ఆరోపణలపై వీడియో దృశ్యాలను పరిశీలించి కేసులు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ కేసులపై బీఆర్ఎస్ మాత్రం పోలీసులే తమ నేతలపై దురుసుగా వ్యవహరించారని, తమ నిరసనను అడ్డుకునే క్రమంలో ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తోంది. మరోవైపు అసెంబ్లీ ప్రాంగణంలో చోటుచేసుకున్న పరిణామాలపై తెలంగాణ హైకోర్టు కూడా స్పందించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవద్దని డీజీపీని ఆదేశించింది. ప్రజాప్రతినిధులు తమ రాజ్యాంగబద్ధ బాధ్యతలు నిర్వర్తించేందుకు సభలోకి వెళ్లే విషయంలో ఆటంకాలు కల్పించరాదని కోర్టు స్పష్టం చేసింది. ఇక సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై కూడా వివాదం చెలరేగింది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయగా, తాను స్పీకర్‌ను అవమానించే ఉద్దేశంతో మాట్లాడలేదని తాతా మధు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేశారు. అసెంబ్లీ తొలి రోజు నుంచే అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకోవడంతో తదుపరి సమావేశాలు మరింత వాడీవేడిగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు బీఆర్ఎస్ తన ఎమ్మెల్సీలకు త్రీలైన్ విప్ జారీ చేసి పార్టీ వ్యూహాన్ని కట్టుదిట్టం చేయగా, మరోవైపు నల్లచొక్కాల నిరసనపై నమోదైన కేసులు రాజకీయంగా మరింత దుమారం రేపుతున్నాయి.








# 'సర్దార్ 2' విడుదలకు రంగం సిద్ధం




కార్తీ, ఎస్‌జే సూర్య ప్రధాన పాత్రల్లో పి.ఎస్. మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సర్దార్ 2' చిత్రం సెప్టెంబర్ 10, 2026న థియేటర్లలో విడుదల కానుంది. చిత్రబృందం అధికారికంగా విడుదల తేదీని ప్రకటించింది. 2022లో వచ్చిన 'సర్దార్'కు సీక్వెల్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో కార్తీ మరోసారి ద్విపాత్రాభినయం చేయనున్నారు. మాలవికా మోహనన్, ఆశికా రంగనాథ్, రాజిషా విజయన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన లభిస్తోంది.

# ఆదర్శ కుటుంబం.. వెంకీ కొత్త సందడి !




వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' సినిమాపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. కుటుంబ వినోదం, త్రివిక్రమ్ మార్క్ సంభాషణలు, వెంకటేష్ కామెడీ టైమింగ్‌తో సినిమా అలరించనుందని చిత్రబృందం చెబుతోంది. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 2న విడుదలకు చిత్రబృందం తొలుత సన్నాహాలు చేసింది.



## ఈశ్వర్ సాయి అరెస్టుపై పోలీసులను ప్రశ్నించిన మాధురి రాథోడ్

నార్సింగి - ప్రభాత సూర్యుడు: ఈశ్వర్ సాయి అరెస్టు విషయంలో పోలీసులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారంటూ మాధురి రాథోడ్ ప్రశ్నించారు. ఘటన జరిగి 16 రోజులు గడిచినా అరెస్టు ఎందుకు చేయలేదని పోలీసులను నిలదీశారు. ఈ మేరకు మాధురి రాథోడ్ నార్సింగి పోలీస్ స్టేషన్‌లో మరోసారి తన స్టేట్‌మెంట్ ఇచ్చారు. స్పందించిన పోలీసులు 24 గంటల్లో ఈశ్వర్ సాయిని అరెస్టు చేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. అదేవిధంగా ఈశ్వర్ సాయి, ఆయన భార్య శరణ్య, సంధ్యా రాణిపై మరో కేసు నమోదు చేసేందుకు నార్సింగి పోలీసులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

Printed by RATNA GRAPHICS, At H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana.
Published by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS, Printed at HYDERABAD and Pulblished at H.No: 7-83/2, HANUMAN NAGAR, KUNTLOOR, ABDULLAPUR MET MANDAL,Hayath Nagar, Pin: 501505, Rangareddy District/Hyderabad City,Telangana.
Editor : CHERUKU UPENDAR, E-mail: prabhathasuryudueditor@gmail.com PRGI Reg No : TGTEL/25/A0555